Koneru Lakshmaiah Education Foundation
(Deemed to be University estd. u/s. 3 of the UGC Act, 1956)
❖ Recognised as Category 1 University by UGC ❖ Approved by AICTE ❖ ISO 21001:2018 Certified
**Campus:** Green Fields, Vaddeswaram - 522 302, Guntur District, Andhra Pradesh, INDIA.
Phone No. +91 8645 - 350 200; www.kluniversity.in
**Admin Off:** 29-36-38, Museum Road, Governorpet, Vijayawada - 520 002. Ph: +91 - 866 - 3500122, 2577715, 2576129

# A report on "ENGINEERS DAY" 15/09/2026 at KLEF




**Details of the Event:**

| | | |
|---|---|---|
| Date of the Event | : | 15-09-2026 |
| Name of the Event | : | Engineers Day |
| No. of Hours | : | 09:30 AM To 12: 30 PM |
| Venue of the Event | : | KLEF |
| No. of Participants | : | Students: 48, Faculty: 04 |

**Description of the Event:**

KLEF – Centre for Extension Activities (CEA), in collaboration with Hobby Clubs, jointly organised “Engineers Day” on 15/09/2026 at KLEF. The programme highlighted the contributions of engineers to technological advancement and societal development. Students participated in awareness activities and reflected on the importance of innovation, creativity, problem-solving and responsible engineering practices.

**Objectives:**

- To create awareness about the role and importance of engineers in society.
- To encourage students to develop innovation, creativity and problem-solving skills.
- To promote responsible and socially relevant applications of engineering and technology.
- To inspire students to contribute to sustainable community development.

**Outcome:**

The programme enhanced students’ awareness of the contributions of engineers and encouraged them to explore innovative ideas. It also promoted teamwork, creativity, technical thinking and social responsibility among the participants.

**Impact of the Society:**

The celebration strengthened awareness about the role of engineering and technology in addressing social and community needs. It encouraged students to apply their knowledge and skills for sustainable development and to become responsible contributors to society.

## Event Photos:











## Press Clippings:

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

### మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు

తాడేపల్లి,సెప్టెంబర్15(ఆంధ్రప్రభ): కెఎల్ యూనివర్శిటీలో మంగళవారం ఇంజనీరింగ్ డే సందర్భంగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని హాబీక్లబ్స్, ఎన్ఎస్ఎస్, సీఈఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్టూడెంట్ అఫైర్స్ డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలనలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యను కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం చేయకుండా సమాజాభివృద్ధికి ఉపయోగించాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేశ ప్రగతికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సమాజ అవసరాలకు అనుగుణంగా వినూత్న ఆవిష్కరణలు చేపట్టాలని, యువ ఇంజనీర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. కార్యక్రమంలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, హాబీక్లబ్స్ ప్రొఫెసర్ ఇంఛార్జి డాక్టర్ ఆర్.శుభాకరరాజు, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, సీఈఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, పలువురు అధ్యాపకులు ఘన నివాళులర్పించారు.



మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పిస్తున్న డా. హబీబుల్లాఖాన్

**2026-09-16 | Guntur | Page 21**

Source: epaper.prabhanews.com

విశాలాంధ్ర

### విశ్వేశ్వరయ్య అంకితభావం ఆదర్శప్రాయం



విశాలాంధ్ర–తాడేపల్లి : ఇంజనీరింగ్ డే సందర్భంగా కేఎల్ యూనివర్సిటీలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హాబీక్లబ్స్, ఎన్ఎస్ఎస్, సీఈఏ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలనలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని స్టూడెంట్ అఫైర్స్ డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్ సూచించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, హాబీక్లబ్స్ ప్రొఫెసర్ ఇంఛార్జి డాక్టర్ ఆర్.శుభాకరరాజు, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, సీఈఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

16/09/2026 | Guntur | Page : 3

Source : https://epaper.visalaandhra.com/

సాక్షి

## దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర కీలకం

**తాడేపల్లి రూరల్:** ఇంజినీరింగ్ డే సందర్భంగా భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని మంగళవారం వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ అఫైర్స్ డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ విద్యను కేవలం ఉద్యోగ సాధనకు పరిమితం చేయకుండా సమాజాభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. హాబీ క్లబ్స్, ఎన్ఎస్ఎస్, సీఈఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, హాబీ క్లబ్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.శుభాకర రాజు, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ పి.సురేష్, సీఈఏ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

16/09/2026 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

సూర్య
www.suryaa.com
16 Sep 2026 - Page 2

## కేఎల్ లో ఘనంగా ఇంజనీరింగ్ డే వేడుకలు



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో మంగళవారం 'ఇంజనీరింగ్ డే' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మహోన్నత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని యూనివర్శిటీకి చెందిన హాబీక్లబ్స్, జాతీయ సేవా పథకం, సీఈఏ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి వర్సిటీ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన స్టూడెంట్ అఫైర్స్ డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో, మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. విశ్వేశ్వరయ్య జీవితంలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం, మరియు సమయపాలనలను నేటి తరం ఇంజనీరింగ్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.ఇంజనీరింగ్ విద్యను కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం చేయకుండా, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజాభివృద్ధికి, దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నిత్యం ఎదురయ్యే సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సమాజ అవసరాలకు అనుగుణంగా వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని కోరారు. యువ ఇంజనీర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే దేశ ప్రగతి మరింత వేగవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ వేడుకల్లో కేఎల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, హాబీక్లబ్స్ ప్రొఫెసర్ ఇంఛార్జి డాక్టర్ ఆర్.శుభాకరరాజు, జాతీయ సేవా పథకం ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, సీఈఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మరియు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.